# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 322 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.20.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రేపు మంత్రి లోకేష్ చేతులమీదుగా అశోక్ లేలాండ్ ప్లాంటు ప్రారంభం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 19**

తొలివిడతలో 600మందికి, మలివిడతలో 1200 మందికి ఉద్యోగాలు అమరావతిభారత ఆటోమొబైల్ రంగంలో 2వ అతిపెద్ద వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ ప్లాంటును విజయవాడ సమీపంలోని మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో 4వస్థానం, ట్రక్కుల ఉత్పత్తిలో 13వస్థానంలో ఉంది. ఇటీవల భారతదేశంలో 34వ ఉత్తమ బ్రాండ్‌గా ర్యాంక్ పొందింది. 75సంవత్సరాల చరిత్ర కలిగిన అశోక్ లేలాండ్ 50దేశాలకు తమ వాహనాలను ఎగుమతి చేస్తోంది. విజయవాడ బెల్ట్‌లో ప్రారంభం కానున్న మొట్టమొదటి ఆటోమొబైల్ ప్లాంటు ఇది. ఇందులో ఫేజ్ -1 లో 600 మందికి, ఫేజ్ -2 లో 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75ఎకరాల్లో విస్తరించిన ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో అశోక్ లేలాండ్ బ్రాండ్ వాహనాలను తయారు చేస్తారు. ఈ ప్లాంట్ లో 7 మీటర్ల నుండి 13.5 మీటర్ల వరకు బి ఎస్. VI బస్ మోడళ్ల బస్సులను ఉత్పత్తి చేస్తారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాల కోసం బాడీ బిల్డింగ్‌ను కూడా చేపడుతుంది. ఈ ప్లాంటు ఫేజ్-1లో, 2లలో సంవత్సరానికి 2400 బస్సుల ఉత్పత్తి సామర్ధ్యంతో పనిచేస్తుంది.

## టన్నెల్‌లో టీబీఎం ప్లాట్ ఫాం కత్తిరింపు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మహబూబ్‌నగర్ : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద స్థలంలోని డీ1, డీ2 ప్రదేశాల్లో తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్ల ద్వారా తొలగిస్తూ ఎప్పటికప్పుడూ బయటకు పంపుతున్నారు. మట్టిని ఎస్కవేటర్ల ద్వారా కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నారు. నాలుగు ఎస్కవేటర్లు, బాబ్ క్యాట్లు నిరంతరాయంగా మట్టి, స్టీల్‌ను తొలగిస్తున్నాయి. ఈ ప్రదేశాల వరకు లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేస్తున్నట్టు అధికారులు తెలియజేశారు. డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులు, ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి ఉన్నత అధికారి బైద్య, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి హరినాథ్ రెడ్డి, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, అన్వి రోబోటిక్ ప్రతినిధులు విజరు, అక్షరు, హైడ్రా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 800 టన్నుల స్టీల్‌ను లోకో ట్రైన్ ద్వారా, 800 టన్నుల మట్టిని, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించినట్టు అధికారులు తెలిపారు.

## తానా సభలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 19**

ఈ ఏడాది జులై 3 నుంచి 5 వరకు అమెరికాలోని డెట్రాయిట్‌లో జరిగే తానా (తెలుగు అసిసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) సమావేశాలకు రావాల్సిందిగా సిఎం నారా చంద్రబాబు నాయుడును తానా ప్రతినిధులు ఆహ్వానించారు. తానా చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, తానా కాన్ఫరెన్స్ డెరక్టర్ సునీల్ పాంత్రా, మాజీ ప్రెసిడెంట్ జయరాం కోమటి పలువురు ఎన్నారైలు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## భువిపైకి సునీత. చిరంజీవి ట్వీట్ !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19**

వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ క్షేమంగా భూమిపై ల్యాండ్ కావడంపై మెగాస్టార్ చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. 8 రోజుల్లో తిరిగొస్తామని వెళ్లి 286 రోజులకు హీరోచితంగా భూమిపైకి వచ్చిన వారికి సుస్వాగతం పలికారు. వీరి కథ అడ్వేంచర్ మూవీకి ఏ మాత్రం తీసిపోదని, బ్లాక్ బస్టర్ అని రాసుకొచ్చారు. సునీత, బుచ్ మరింత శక్తిని పొందాలని ఆకాంక్షించారు..

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి తానా అధికారిక ఆహ్వానం



**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 19**

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో జులై 3 నుండి 5 వరకు అమెరికా మిషిగాన్ రాష్ట్రం, నోవీ నగరంలోని శుభర్బన్ కలెక్షన్ షోప్లేస్ వేదికగా 24వ తానా మహాసభలు నిర్వహించనున్నారు. ఈ మహాసభలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు తానా ప్రతినిధులు ఆయన్ను అసెంబ్లీలో స్పీకర్ చాంబర్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ళ. తదితరులు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తానా సంస్థ ఉత్తర అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ నార్త్ అమెరికా తెలుగు సమాజానికి సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తోంది అని . ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే తానా మహాసభలు భారతీయ వర్గాలలో అతిపెద్ద సదస్సులలో ఒకటిగా నిలుస్తాయి అని ఈ సందర్భంగా తా నా మహాసభల చైర్మన్ గంగాధర్ నాదేళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వ్యాపార, ఆధ్యాత్మిక, రాజకీయ, వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర రంగాల్లో పేరుపొందిన ప్రముఖులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ప్రతిసారి దాదాపు 10,000 మందికిపైగా తెలుగు ప్రజలు ఈ మహాసభలకు హాజరవుతారు అని వారు తెలిపారు . స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు వల్ల మహాసభలకు మరింత మన్నన లభిస్తుందని, ఈ సందర్భంగా ఆయన్ను ఆహ్వానించడాన్ని తాము గౌరవంగా భావిస్తున్నామని తానా ప్రతినిధులు తెలిపారు.

## ఇండియా తీసేసిభారత్ పెట్టండి! కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19**

ఢిల్లీ హైకోర్టు, రాజ్యాంగాన్ని సవరించి 'ఇండియా' అనే పదాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'తో భర్తీ చేయాలన్న సుప్రీం కోర్టు 2020 ఆదేశాన్ని కేంద్ర ప్రభుత్వం పాటించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషనర్ వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, కేంద్రం సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఆదేశించింది. ఇండియా అనే పేరు వలసవాద వారసత్వం అని, భారత్ అనే పేరు దేశ చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబం అని పిటిషనర్ కోర్టుకు వివరించారు. రాజ్యాంగాన్ని సవరించి, ఇండియా అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేయాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదనే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టును కోరారు. ఇండియా అనే పేరు వలస వారసత్వం అని, ఇది దేశ నాగరికత నైతికతను పూర్తిగా సూచించదని, అయితే భారత్ దాని సాంస్కృతిక, చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో



జరిగిన చర్చల సందర్భంగా, దేశాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'గా పేరు మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ హైలైట్ చేశారు. అయితే, రాజ్యాంగ తుది వెర్షన్ రెండు పేర్లను అలాగే ఉంచింది, ఈ విషయం పరిష్కారం కాకుండా వదిలివేసింది. "భారత్ అనేది మన దేశపు ఏకైక పేరు అని నిర్ధారించడం ద్వారా ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ పెట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. 2020లో సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర పాటించేలా చూడాలని విన్నవించుకున్నారు. పిటిషన్ నమహా తరఫు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు.. ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ అని పెట్టాల్సిందిగా సుప్రీం తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**





**ములుగు నివాస్ న్యూస్ మార్చి 19**

ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి, జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలనిఅత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలనుతీసుకోవాలన్నారు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మల్లు స్వరాజ్యం తరహాలోని నేను అడవి నుంచి అసెంబ్లీలో అడుగు పెట్టాను






**ములుగు నివాస్ న్యూస్ మార్చి 19**

మల్లు స్వరాజ్యం పోరాటాల నుంచి నేను స్ఫూర్తి పొందాను ఉన్నత కుటుంబంలో పుట్టి వందలాది ఎకరాలను త్యాగం చేసి పేదల కోసం పోరాటాలు చేశారు ములుగు నర్సంపేట వంటి ప్రాంతాల్లో దల కమాండర్ గా మల్లు స్వరాజ్యం పనిచేశారు మల్లు స్వరాజ్యం జీవితాన్ని చదివి ప్రజా జీవితంలోకి అడుగు పెట్టాను జనంతో మమేకం అవ్వడం మల్లు స్వరాజ్యం నుంచి నేర్చుకున్నాను మల్లు స్వరాజ్యం లాగానే నా జీవితం కూడా సాగింది అడవి నుంచి బయటికి వచ్చిన తర్వాత రాజకీయ రంగాన్ని నేను ఎంచుకోవడానికి మల్లు స్వరాజ్యమే కారణం తెలంగాణ అంటేనే పోరాటం, త్యాగం ఆ పోరాటానికి త్యాగానికి మల్లు స్వరాజ్యం నిలువెత్తు రూపం తెలంగాణ త్యాగధనుల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించేందుకు మా ప్రభుత్వం పనిచేస్తుంది అందుకే మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాను తెలుగు యూనివర్సిటీకి తెలంగాణ వైతాళికుడు సూరవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాం ప్రజా యుద్ధనౌక గద్దర్ ను గుర్తు చేసే విధంగా ఆయన పేరుతో అవార్డులు ఇస్తున్నాం తెలంగాణ మట్టి మనుషులైన గోరేటి, పాశం యాదగిరి వంటి వారికి సన్మానాలు చేశాము తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణకు విముక్తి కలిగింది విముక్తి పోరాటంలో కీలక పాత్ర పోషించిన మల్లు స్వరాజ్యం, ప్రజలకు గుర్తుండేలా పనిచేస్తాం మల్లు స్వరాజ్యం ఫస్ట్ ఏర్పాటులో, ఆమె విగ్రహ ఏర్పాట్లు నా వంతు పాత్ర పోషిస్తా మహిళా సమానత్వం కోసం, పేదరిక నిర్మూలన కోసం మల్లు స్వరాజ్యం చివరి వరకు పోరాటం చేశారు ఆమె స్ఫూర్తిగా పేదరిక నిర్మూలన కోసం, వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం మనమంతా పనిచేయాలి

## ఐపీఎల్ ఆరంభ వేడుకలకు బాలీవుడ్ స్టార్స్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్: క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18 సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈ నెల 22న మెగా టోర్నీ షురూ కానున్నది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించనున్నారు. ఇక ఈ ఈవెంట్‌లో పలువురు స్టార్ సెలబ్రిటీలు సందడి చేయనున్నట్లు తెలిసింది. ఆరంభ వేడుకల్లో అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పంజాబ్ స్టార్ ర్యాపర్ కరన్ ఔజ్లా ప్రత్యేక షో చేయనున్నట్లు తెలిసింది. అంతేకాదు, బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీలు సల్మాన్ ఖాన్, వరుణ్ ధావన్, కత్రినా కైఫ్, విక్కీ కౌషల్, త్రిప్తి దిమ్రి, మాధురీ దీక్షిత్, జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటాని తదితర స్టార్స్ పాల్గొననున్నారు. ఆరంభ వేడుకల్లో వీరు ప్రత్యేక ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

-రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

-తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్‌చెరు: మార్చ్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

-రెండు బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం సంతోషకరం

-రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం

-ఈ బిల్లులకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాం

-నీలం మధు ముదిరాజ్






**పటాన్ చేరు: మార్చ్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అగ్రనేతలు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.

# విద్యార్థులకు ఫ్రీగా శిక్షణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణను ఫ్రీగా ఇచ్చినట్లు కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు నారాయణపేట లో ఎస్సీ బాలుర వసతి గ్రహంలో బుధవారం భారత కృతిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకారణాలను పంపిణీ చేశారు భవిత సెంటర్లో దివ్యాంగులకు వచ్చే శిక్షణను తల్లిదండ్రులు సద్వియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 27 నుంచి శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు



**శ్రీశైలం నివాస్ న్యూస్ మార్చి 19**

ఆంధ్రప్రదేశ్ శ్రీశైలంలో మార్చి 27 నుంచి 31 వరకు ఉగాది మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లలో మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు అందించాలని ఈవో శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు. తొక్కిసలాట జరగకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యూలైన్లు, పాతాళగంగ తదితర ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు వెంటనే సభ్యత్వములు ఇచ్చి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి,

## ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం



**నివాస్ న్యూస్ నర్సంపేట**

అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) అనుబంధ వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మిక సంఘం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ కి వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు, కూలీలకు సభ్యత్వం గుర్తింపు కార్డులు అందజేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం ఈ కార్యక్రమానికి హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు, గత కొన్ని సంవత్సరముల క్రితం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వము గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగినది. ఆనాటి నుండి నేటి వరకు అదే హమాలీ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి రెన్యువల్ చేయటం జరుగుచున్నది. కానీ నూతనముగా సభ్యత్వం గాని గుర్తింపు కార్డులు కానీ ఇవ్వడం లేదు. వివిధ ముఠాలలో పనిచేయుచున్న హమాలీ కార్మికులు కొంతమంది 60 సంవత్సరములకు పైబడి వయస్సు మళ్ళీ నందున వారు హమాలీ పనులు చేయలేక హమాలీ పనిని మానుకోవటం, కొంతమంది కార్మికులు అనారోగ్యములతో మరణించటం, మరి కొంతమంది హమాలీ కార్మికులు హమాలీ పనుల నుండి వెళ్లిపోయి వేరే పనులు చేసుకోవడం జరుగుచున్నది. వెళ్లిపోయిన కార్మికుల స్థానములలో ముఠామేస్త్రీలు కొత్త సభ్యులను చేర్చుకొని మార్కెట్లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతుల పనులను వెళ్లదీయటం జరుగుచున్నది. కానీ ఈ కార్మికులకు వ్యవసాయ మార్కెట్ నుండి సభ్యత్వం గానీ గుర్తింపు కార్డులు కానీ పొందలేకపోతున్నారు. దీనివలన హమాలీ కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన బట్టలు, తదితర రాయితీలు పొంద లేకపోతున్నారు. అలాగే ఏదైనా ప్రమాదములు జరిగినను ఎలాంటి సహకారములు వ్యవసాయ మార్కెట్ నుండి ఉండటం లేదు. కావున నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మార్కెట్ కమిటీ కార్యదర్శి స్పందించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు, కూలీ కార్మికులకు సభ్యత్వము ఇచ్చి గుర్తింపు కార్డు అందజేయాలని వినతిపత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు మంద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు జనార్ధన్, కోశాధికారి బొల్లెన రమేష్, సంఘం నాయకులు ఇప్ప బాబు, ఎద్దు రాములు, రమేషు, రవీందర్, కుమారస్వామి, రాజు, వెంకన్న, సతీష్, వీరన్న, రాజాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన తెలంగాణ శాసనసభ



**నివాస్ న్యూస్ నర్సంపేట**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన ప్రకారం బీసీ గననచేసి నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 27/ఉన్నబిల్లును 42/కు పెంచి ప్రవేశపెట్టినందున ఎస్సీలకు 10/ ఉన్న బిల్లును 15/.కు పెంచి ప్రవేశపెట్టినందున మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శాఖమురి హరిబాబు ఓబీసీఎల్ ఖానాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు వెంకట ప్రసాద్ యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు చెడుపాక ఉపేందర్ ఖానాపూర్ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి అధ్యక్షులు అధ్యక్షులు కమలుద్దీన్ ముదురు కుమార్ అన్నా అశోక్ పిన్ని కుమార్ వల్ల వెంకన్న జలేంద్ర చారి రాగం మల్లేష్ కిరణ్ నరసయ్య బీసీ సెల్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రేస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది ఫైర్..

## 15 నెలల పాలనలో పూర్తిగా కాంగ్రేస్ ఫేయిలైంది..



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్ / నర్సంపేట పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ రైతులకు నీళ్ళివటంలో లేదు.. కాంగ్రెస్ పాలనలో దేవాదుల లోపబూయిష్టంగా ఉండే కేసీఆర్ వచ్చిన తర్వాత తుపాకుల గూడెం వద్ద 6 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా సమ్మక్క సాగర్ బ్యారేజి నిర్మించి,ప్రణాళికలు రచించారు.. నీటి నిల్వలున్నా పంటలెందుకెండుతున్నాయో మంత్రులు సమాదానం చేయాలి. మంత్రులు,కాంగ్రెస్ నేతలు అవగాహన లేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.. సమృద్ధిగా నీటినిల్వలుంటే నీరు లేదని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటు 60 వేల ఎకరాల్లో పంటలెండాయి,రైతులకు నష్టపరిహారాన్ని డిమాండ్ చేస్తున్నారు..దాని నుండి దృష్టిమరల్చేందుకే డ్రామాకు తెరలేపారు. మోటర్ల ప్రారంభించాకే ఇక్కడనుండి వెల్తామని ప్రగల్బాలు పలికిన ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి దొంగల్లా పారిపోయారు..ఏ మొహం పెట్టుకుని మళ్ళీ వరంగల్ కు వస్తారో సమాదానం చెప్పాలి..? దేవాదుల మేయింటెనెన్స్ ప్రతీ ఏటా 7 కోట్లు ఖర్చు అవుతుంది..కాంట్రాక్టర్ 20% కమీషన్ ఇవ్వనన్నందుకు బిల్లులు విడుదల చేయలేదు..సదరు కాంట్రాక్టర్ వాళ్ల టీమ్ సమ్మె చేస్తేనే నేడు ఈ దుస్థితి..ఇది కాంగ్రేస్ పాపమే.. ప్రాజెక్ట్ నిర్వహణలో కాంగ్రేస్ వైఫల్యం సమ్మక్కసాగర్ బ్యారెజ్ నిండా నీళ్ళున్నా ఎందుకు నీళ్ళవ్వలేదు,పంటలెందుకు ఎండగొట్టారో సిగ్గుంటే ప్రెస్ మీట్ పెట్టి సమాదానం చెప్పాలి.. 12 నియోజకవర్గాల్లో 2 లక్షల ఎకరాల్లో పంట ఎండే పరిస్థితిని కాంగ్రేస్ తీసుకువచ్చింది..

# బీసీ సంఘాల పోరాటాల ఫలితమే బీసీ బిల్లు..




**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం అమలుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు పెట్టి ఆమోదించడంలో బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే సాధ్యమైందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు..

బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేసి బీసీ ల లెక్కలు తీసి అసెంబ్లీ లో 42 శాతం అమలుకు బిల్లు పెట్టడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని ఎమ్మెల్యేలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే విధంగా కేంద్ర ప్రభుత్యం పై అన్ని పార్టీల మద్దతు తీసుకొని వత్తిడి తెచ్చి బిల్లు కు చట్ట బద్ధత కల్పించి అమలు అయ్యే విధంగా కృషి చేయాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు అశ్విని సత్యం, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ విశ్వనాథ్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి. కేశవులు, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వీరప్ప, ముదిరాజ్ సంఘం నాయకులు భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# 3,04965 కోట్లతో తెలంగాణ బడ్జెట్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19

తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025-26కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అనంతరం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ను ప్రవేశపెడుతు న్నారు. రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504కోట్లుగా పేర్కొన్నారు. అసెంబ్లీలో 2025-26 ఏడాదికి బడ్జెట్ ప్రవేశపె డుతున్న సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మమ్మ ల్ని నమ్మి అధికారం కట్ట బెట్టారని, ప్రజలకు జవాబు దారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నామని అన్నారు. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నా మన్న భట్టి.. కొందరు పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నా మని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకెళ్తున్నా మని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.5,006 కోట్లు ఆదా అయిందని, ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీ ఆక్యూ పెన్సీ రేషియే 94శాతానికి పెరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. రూ.500 కు గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43లక్షల కుటుంబా లకు లబ్ధి చేకూర్చుతున్నా మని, సిలీండర్ల రాయితీ కింద రూ.433 కోట్లు చెల్లించామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 50లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఈ పథకంకోసం రూ.1,775 కోట్లు రాయితీ ఇచ్చామని భట్టి తెలిపారు.

శాఖల వారిగా కేటాయించిన బడ్జెట్!

వ్యవసాయశాఖ - రూ.24,439 కోట్లు
పశుసంవర్ధకం - రూ.1,674 కోట్లు
పౌరసరఫరాలశాఖ - రూ.5,734 కోట్లు
విద్యా రంగం - రూ.23,108 కోట్లు
కార్మికశాఖ - రూ.900 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ - రూ.31,605 కోట్లు
మహిళా శిశుసంక్షేమశాఖ - రూ.2,862 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం - రూ.11,405 కోట్లు
చేనేత రంగం - రూ.371 కోట్లు
మైనార్టీ సంక్షేమం- రూ.3,591 కోట్లు
పరిశ్రమలు - రూ.3,527 కోట్లు
ఐటీ రంగం - రూ.774 కోట్లు
విద్యుత్ రంగం - రూ.21,221 కోట్లు
వైద్య రంగం - రూ.12,393 కోట్లు
పురపాలక రంగం - రూ.17,677 కోట్లు
నీటిపారుదల శాఖ - రూ.23,373 కోట్లు
రహదారులు, భవనాలశాఖ - రూ.5,907 కోట్లు
పర్యాటక రంగం - రూ.775 కోట్లు
క్రీడలు - రూ.465 కోట్లు
అటవీ, పర్యావరణం - రూ.1,023 కోట్లు
దేవాదాయశాఖ - రూ.190 కోట్లు
హోంశాఖ - రూ.10,188 కోట్లు
ఎస్డీఎఫ్, సీడీపీ నిధులు రూ.3,300 కోట్లు
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూ.2,900 కోట్లు
విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల మెరుగుదల - రూ.500 కోట్లు
ఫ్యూచర్ సిటీ అభివృద్ధి - రూ.100 కోట్లు
ఇందిరా గిరి జల వికాసం - రూ.600 కోట్లు
నగరాభివృద్ధి - రూ.వెయ్యి కోట్లు
పర్యాటక ప్రాజెక్టులు - రూ.721 కోట్లు
గ్రామాల్లో వంద శాతం సౌర విద్యుత్ - రూ.1,500 కోట్లు
గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహం - రూ.వెయ్యి కోట్లు
డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు - రూ.1,511 కోట్లు
కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ - రూ.3,683 కోట్లు
ఉపకారవేతనాలు - రూ.4,452 కోట్లు
బియ్యం రాయితీ - రూ.3 వేల కోట్లు
రైతు బీమా - రూ.1,589 కోట్లు

# ఎండిన వరితో అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎం ఎల్ సి.ల ఆందోళన


## ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19

రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందాల పోటీలా అంటూ నినాదాలు ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే.. ముందుచూపు లేని ఈ సన్నాసి ప్రభుత్వం.. మూర?పు ప్రభుత్వమే కారణం లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్న దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు.. దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డినే రేవంత్ రెడ్డి చేతకానితనం తెలివిలేని తనం సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని, చేతకానిలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయి రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున పంటల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము ఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి ఈ మేరకు రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ లోనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరఫున మేము డిమాండ్ చేస్తున్నాము ఎండిపోయిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో మా పార్టీ పర్యటిస్తుంది అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు బాధ లేదు 480 మందికి పైగా రైతన్నలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు కేసీఆర్.మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నది కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తుంది.. బ్రోకర్ల మాదిరి ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తుంది గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి నిలుచున్నది సాధారణంగా అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో నమోదు అయిన జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదు కృష్ణా జలాలను వాడుకొని కృష్ణ పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించాము గతంలో ఎండిన పంటలు ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి ఈరోజు తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం 22% కృష్ణా నీటిని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదు అందుకే పంటలు ఎండిపోతున్నాయి రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉంది దేవాదులకు పంపుల నిర్వాణ కోసం రూ. 6 కోట్ల రూపాయలు ఇవ్వకపోవడం వలన రూ. 600 కోట్లకు పైగా నష్టం జరిగింది. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నది మా నాయకులు ఈ దున్నపోతు ప్రభుత్వాన్ని మొద్దునిద్ర లేపే దాకా దేవాదుల పంపులను పట్టించుకోలేదు అందుకే అంటున్నాము ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు, కాలం తెచ్చిన కరువు కాదంటున్న రేవంత్ రెడ్డి కేసీఆర్ పైన ఉన్న గుడ్డి ద్వేషంతో తెచ్చిన కరువు ఇది.

# రూ.400 కోట్ల పన్నులు చెల్లించాంఅయోధ్య టస్టు



అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19

గత ఐదేళ్లలో ప్రభుత్వానికి పన్నుల రూపేణా దాదాపు రూ.400 కోట్లు చెల్లించినట్లు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. ఇందులో రూ.270 కోట్లు జీఎస్టీ కాగా, మిగతా రూ.130 కోట్లు ఇతర పన్నులు ఉన్నాయని ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారు. ఇటీవల మహా కుంభమేళా సమయంలో 1.26 కోట్ల మంది అయోధ్యను సందర్శించినట్లు తెలిపారు.

# రేషన్ పొందాలంటే ఈకెవైసి తప్పనిసరి.. పెండింగ్లో ఉంటే వచ్చే ఏప్రిల్ నెల రేషన్ రాదు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19

రేషన్ కార్డుదారులకూ ఈకేవైసీ నమోదు తప్పనిసరి అయింది. ఇప్పటికీ చేయించుకోకుంటే వచ్చే నెల నుంచి రేషన్ బియ్యం పొందేందుకు వీలుండదని అధికారులు చెబుతున్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే వాటిలో పారదర్శకత కోసం జాతీయ సమాచార సంస్థ (ఎన్ఐసీ) ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ నవీకరిస్తున్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ లేకున్నా సరకులు ఇచ్చేవారు. ఇకపై అలా కుదరదని, నమోదు చేసుకోని వారంతా వెంటనే చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇప్పటికే ఈకెవైసి పెండింగ్ ఉన్నవారి వివరాలు ఆయా పంచాయితీలకు రెవెన్యూశాఖ సమాచారం అందించింది. తెలంగాణ ప్రభుత్వం

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నూగూరు వెంకటాపు నివాస్ న్యూస్ మార్చి 19

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు బీసీ కులాలకు 42% రిజర్వేషన్ కల్పించిన ఏకైక సీఎంగా. నిలిచారని ఇంకా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ జై రేవంత్ రెడ్డి , అని నినాదాలు పలుకుతూ వెంకటాపురం మండలంలో ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ వద్ద. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం ఈ సందర్భంగా జరిగింది. ఇందులో పాల్గొన్నవారు మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ బ్లాక్ అధ్యక్షుడు చిడెం శివ కిలారి సిటీ మురళి రాంబాబు నాగేశ్వరరావు . కళాధర్ . మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావుమరియు ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు

# 'నేను ఇంటికి రాను.. నన్ను మర్చిపో' భర్తకు మెసేజ్ పెట్టి.



హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 19

భర్తకు మెసేజ్ పెట్టి ఓ మహిళ అదృశ్యమైన సంఘటన హైదరాబాద్ సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. సాయిబాబానగర్ పాండుబస్తీలో రమేష్, మీనాక్షి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ నెల 16న సాయంత్రం ఆమె ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లింది. రాత్రి 10.45 గంటలకు 'నేను ఇంటికి రాను.. నన్ను మర్చిపో' అంటూ ఆమె భర్తకు మెసేజ్ పంపింది. దీంతో రమేష్ తన భార్య కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటు నమోదు పై విస్తృత ప్రచారం చేయాలి

అశ్వారావుపేట : ఓటు నమోదు పై విస్తృత ప్రచారం చేయాలని,రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్ లను నియమించాలని స్థానిక తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ రాజకీయ నాయకులకు సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయము లో బుధవారం 118 - అశ్వారావుపేట (యస్.టి.) నియోజక వర్గం రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో తహశీల్దార్,సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి వి కృష్ణ ప్రసాద్, మరియు తహశీల్దారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో (18) సంవత్సరములు వయస్సు నిండి ఓటు లేని వారిని ఓటు నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించమని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేసినారు. అదేవిధంగా మరణించిన వారు డబల్ గా నమోదైన వారి పేర్లను గుర్తించినట్లు అయితే ఫారం - 7 ద్వారా బూత్ స్థాయి అధికారులతో విచారణ చేపించి తగు చర్యలు తీసుకోబడునని తెలియజేసినాడు.ఏమైనా సవరణలు ఉన్నచో పారం - 8 ద్వారా దరఖాస్తు చేసుకోవలసి నది తెలిపినారు. అదేవిధంగా రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో నియోజక వర్గం లో గల 184 పోలింగ్ బూత్ లకు సంబంధించి బూత్ స్థాయిలో బీఎల్ఏ (బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించి అట్టి జాబితాను రిజిస్ట్రేషన్ అధికారి కార్యాలయంలో సమర్పించమని తెలిపినారు

# భారత పేరు ప్రతిష్ఠ రాజ్యాంగ మార్పులపై చర్చ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 19

హైకోర్టు సుప్రీం కోర్ట్ 2020లో సుప్రీం కోర్టు ఇండియా అనే పదాన్ని భారత్ లేదా హిందుస్తాన్ గా భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన ఇచ్చింది. ఇటీవల, ఢిల్లీ హైకోర్టు ఈ సూచన అమలుకు కేంద్రాన్ని కోరింది. దీనిపై బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఇండియా vs. భారత్ - వలసవాదపు చాపకింద నీరులా?

పిట్టా శ్రీనివాసరెడ్డి అభిప్రాయాన్ని ప్రకారం, "ఇండియా" అనే పేరు వలసవాద వారసత్వాన్ని సూచించగా, "భారత్" అనే పేరు దేశ చరిత్ర, సంస్కృతి ప్రతిబింబమని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించి అధికారికంగా "భారత్" అనే పేరు అమలు చేయాలని పిలుపునిచ్చారు.

భారతీయ సాంస్కృతిక వారసత్వం - భగవద్గీత ప్రభావం

భారతదేశంలో రామాయణం, మహాభారతం, భగవద్గీత, ఉపనిషత్తులు వంటి గ్రంథాలు మానవజీవన విధానాన్ని నిర్దేశించాయని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

భగవద్గీత బోధనల ఆధారంగా బ్రిటన్ పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు.

ఇతిహాస పరంగా "భారత్" ప్రాముఖ్యత

శ్రీరాముడు 12,000 సంవత్సరాలపాటు "భారత్" పేరుతో పరిపాలించి రామరాజ్యం స్థాపించారని పేర్కొన్నారు.

స్వామి వివేకానందుడు చికాగోలో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక సభలో భారత్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని వివరించారు.

నరేంద్ర మోడీ - "అభినవ భక్త రామదాసు"?

500 సంవత్సరాల తరువాత, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలో శ్రీరామ మందిరాన్ని పునర్నిర్మించి, "అభినవ వివేకానందుడు, అభినవ భక్త రామదాసు"గా ప్రఖ్యాతి గడించినట్లు పేర్కొన్నారు. "విశ్వగురు"గా మోడీ గుర్తింపు పొందారని వివరించారు.

సామాజిక వాదం లేదా రాజకీయ ప్రేరణ?

ఈ తీర్మానం భారతీయ సంప్రదాయాలను నిలబెట్టే చర్యగా కనిపిస్తున్నప్పటికీ, దీనికి రాజకీయ ప్రేరణ ఉందా? లేదా ఇది నిజంగా వలసవాద ప్రభావాన్ని తొలగించేందుకు చేసిన ప్రయత్నమా? అనే చర్చ కొనసాగుతోంది.

"భారత్" అనే పేరు పట్ల ప్రజలు ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నారా? లేక ఇది విభజనల సమస్యలకు దారి తీసేలా ఉందా? - ఈ అంశంపై సమాజం, చట్టపరంగా చర్చించాల్సిన అవసరం ఉంది.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





రామగుండం నివాస్ న్యూస్ మార్చి 19

బుధవారంరోజు రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడనిపనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణ

# ఈ నెల 25, 26 తేదీల్లో కలెక్టర్ల సదస్సు




అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ నెల 25, 26 తేదీల్లో కలెక్టర్ల సదస్సును నిర్వహించనుంది. సచివాలయంలో జరిగే ఈ సదస్సులో రాష్ట్ర పరిపాలనలోని కీలక అంశాలను సమీక్షించనున్నారు. ముఖ్యంగా, జిల్లాల స్థాయిలో ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారు.

గత నిర్ణయాల అమలు సమీక్ష

ఈ సమావేశంలో, గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించనున్నారు. ప్రత్యేకంగా, పీ4 విధానంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ప్రభుత్వ సేవల మరింత మెరుగుదల కోసం కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు.


వాట్సాప్ గవర్నెన్స్, పథకాల పంపిణీ

నూతనంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థపై సమావేశంలో చర్చ జరగనుంది. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం వంటి అంశాలను చర్చించనున్నారు. అదనంగా, అర్హులకు సంక్షేమ పథకాలను వేగంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం ఆదేశించనున్నారు.

రాష్ట్ర అభివృద్ధిపై దిశానిర్దేశం

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి వివిధ విభాగాలపై సమీక్ష నిర్వహించి, కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థంగా ఉండేలా చర్యలు తీసుకోవడం ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నారు. కలెక్టర్ల సూచనలు, ఫీడ్బ్యాక్ తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోవచ్చు.

# గేట్ 2025 ఫలితాలు విడుదల




హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో https://goaps.iitr.ac.in/login ఫలితాలు తెలుసుకోవచ్చు. గేట్ పరీక్షను ఐఐటీ రూర్కీ నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. సుమారు 80శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. స్కోరు కార్డులు మార్చి 28నుంచి మే 31వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. డౌన్‌లోడ్ ఆలస్యం చేస్తే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ గేట్ పరీక్షలు నిర్వహిస్తారనే సంగతి కూడా అందరికీ తెలిసిందే.

# కీలక బిల్లుకు శాసనసభ ఆమోదం




అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ.. ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే సునీత విలియమ్స్ కు అభినందనలు.. శుభాకాంక్షలు చెప్పింది శాసనసభ సునీత విలియన్స్ జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తర్వాత అసెంబ్లీ లో క్వశ్చన్ అవర్ ప్రారంభం అయింది.. సంచార పశువైద్యశాలలు విశాఖ స్టీల్ ప్లాంట్ భూములలో. రైతులకు నష్టపరిహారం.. ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యం..ఈ అంశలకు సంబంధించి చర్చ జరిగింది.. సంచార పశువైద్యశాలలకు సంబంధించి గత ప్రభుత్వంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సభ్యులు ప్రశ్నించారు.. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.. ఉన్నత స్థాయి విచారణ జరిపిస్తామని మంత్రి అచ్చం నాయుడు హామీ ఇచ్చారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లో సూపర్ స్పెషాలిటి వైద్యనికి సంబంధించి చర్చ జరిగింది.. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో మంచి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు మంత్రి సత్యకుమార్ ..క్యాన్సర్ కేర్ సెంటర్లు.. ట్రామా సెంటర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అయినప్పటికీ కూడా మెరుగైన వైద్యంపై దృష్టి పెడతామని సత్యకుమార్ చెప్పారు.. ఇవాళ ఏపీ అసెంబ్లీలో ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు ప్రవేశపెట్టారు..ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది గతంలో ఉపాధ్యాయ బదిలీల్లో ఎలాంటి పారదర్శకత్వం ఉండేది కాదన్నారు మంత్రి లోకేష్.. బదిలీల్లో అనేక అవకతవకలు జరిగాయి అన్నారు.. ఇలాంటి వాటిని అరికట్టి బదిలీల్లో పారదర్శకత తేవడం.. విద్యావిధానం అందుబాటులో ఉండేలా చూడడం కోసం ఈ బిల్లు తీసుకొచ్చాం అన్నారు మంత్రి లోకేష్.. ఇవాళ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టారు.. ఆల్రెడీ ఇప్పటికే బడ్జెట్ కు సంబంధించి చర్చ జరిగింది కాబట్టి ఈ బిల్లు పై ప్రత్యేక చర్చ అవసరం లేదని ఆర్థిక మంత్రి పయ్యావుల సభకు తెలిపారు.. దీంతో ద్రవ్య వినిమయ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.. ఈ బిల్లు వల్ల. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి జీతాలు, బిల్లుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా చెల్లింపులు జరగడానికి ఆస్కారం ఉంటుంది.. ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.

# వైఎస్సార్సీపీకి మరో షాక్ - ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా



అమరావతి,నివాస్‌న్యూస్ ప్రతినిధి మర్రి రాజశేఖర్ శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజును కలిసి రాజీనామా పత్రం అందజేశారు. స్పీకర్ ఫార్మాట్?లో రాజీనామా చేసారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని కోరారు. మర్రి రాజశేఖర్ పదవీ కాలం 2029వరకూ ఉంది. త్వరలో తెలుగుదేశం గూటికి మర్రి రాజశేఖర్ చేరనున్నట్లు సమాచారం. రాజీనామా ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కోరారు.

చిలకలూరిపేట ఇన్చార్జిగా విడదల మాజీ మంత్రి రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. రజనీని వైఎస్సార్సీపీ ఇంచార్జిగా నియమించిన నాటి నుంచి రాజశేఖర్? వైఎస్సార్సీపీకి దూరంగా ఉంటున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే వైఎస్సార్సీపీ నేతలు లాబీలో ఆయనతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. తాను నిర్ణయం తీసుకున్నానని రాజశేఖర్ తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు మర్రి తెలిపారు.

ఇప్పటివరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసారు. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ ఇప్పటికే రాజీనామా చేయగా మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైఎస్సార్సీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య 5కు పెరిగింది. మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్స్ట్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చ జరుగుతోంది.

మర్రి రాజశేఖర్ రాజీనామాతో పాటు తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గతంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు స్వీకర్ను పట్టుబట్టారు. రాజీనామాలు ఆమోదించాలంటూ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ చైర్మన్ వద్ద నినాదాలు చేసారు.

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. నా రాజీనామాను వెంటనే ఆమోదించాలని ఛైర్మన్‌ను కోరా. వైసీపీ సభ్యత్వానికీ రాజీనామా చేస్తా. కార్యకర్తలతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా. -మర్రి రాజశేఖర్

# తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్..!




హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది. కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు సీఈఓ క్రిస్ కెంప్జెన్స్కి, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపైసంతకంచేసింది. ఈ సమావేశంలోప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

# ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు లేవు : జితేందర్ సింగ్



న్యూఢిల్లీ:నివాస్ న్యూస్ ప్రతినిధి ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి జిత్రేందర్‌సింగ్ బుధవారం వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు, సంస్థలు పదవీ విమరణ వయసులో మార్పులు చేయాలని కోరారా? అని లోక్‌సభలో అఢిగిన ప్రశ్నకు.. ఆయన జాతీయ మండలి (జాయింట్ కన్సల్టేటివ్ మెకానిజం) సిబ్బందివైపు నుంచి ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవని కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు వివరాలు, పదవీ విరమణ వయసు తేడాలకు కారణాలను వివరించాలని కోరగా.. ఈ విషయం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని.. అలాంటి డేటా ఏదీ కేంద్రం వద్ద ఉండదని ఆయన చెప్పారు.

# ఇండియన్ రిచెస్ట్ (రూ.3400 కోట్లు) ఎమ్మెల్యే ఇతనే!- చంద్రబాబు నాయుడు, జగన్ ఆస్తులు ఎంతంటే?

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి దేశంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యేగా మహారాష్ట్రకు చెందిన భాజపా నేత పరాగ్ షా నిలిచారు. ముంబయిలోని ఘాట్కోపర్ తూర్పు నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎమ్మెల్యేల ఆర్థిక, నేర, రాజకీయ నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఎస్?) చేసిన విశ్లేషణలో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలోని అత్యంత సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.1413 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఇక అత్యంత పేద ఎమ్మెల్యేగా బంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా నిలిచారు. ఆయన ఆస్తుల విలువ కేవలం రూ.1700 కావడం విశేషం.

ఈ లెక్కలు వాస్తవమేనా?

ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లను ఏడీఆర్ పరిశీలించింది. దేశంలోని 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 4,092 ఎమ్మెల్యేల ఆర్థిక వివరాలను, వారిపై ఉన్న కేసులను విశ్లేషించింది. దస్త్రాలు సరిగ్గా స్కాన్ చేయకపోవడం వల్ల 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేకపోయినట్లు ఏడీఆర్ పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయని తెలిపింది.



వీరు కూడా వెరీ రిచ్!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఆస్తుల విలువ రూ.931 కోట్లు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఆస్తువ విలువ రూ.757 కోట్లు

ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే పి.నారాయణ ఆస్తుల విలువ రూ.824 కోట్లు

# వైయస్ఆర్ జిల్లా పేరు మారుస్తూ ఎపి కేబినెట్ నిర్ణయం



అమరావతినివాస్ న్యూస్ ప్రతినిధి వైఎస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ఎపి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేశారు. రాజధాని అమరావతిలో భూ కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం లభించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఈ అంశంపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనితోపాటు కేబినెట్‌లో మరికొన్ని నిర్ణయాలు చేశారు. నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేటు యూనివర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు ఇకపై తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించింది.

# పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు - తీర్పు 21కి వాయిదా



గుంటూరు.నివాస్ న్యూస్ ప్రతినిధి సీఐడీ కోర్టులో వైసిపి నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. బుధవారం న్యాయస్థానం తీర్పునిస్తూ ఈనెల 21 కి వాయిదా వేసింది. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసుకు సంబంధించి పోసాని గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ తదితరులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రదర్శించిన పోసానిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ గతేడాది అక్టోబరు 9వ తేదీన సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కోర్టు ఆదేశాల మేరకు సీఐడీ పోలీసులు ఆయన్ను గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు విచారించారు. డీఎస్పీ లక్ష్మయ్య తదితరులు 32 ప్రశ్నలు అడగ్గా కొన్నింటికి స్పష్టమైన సమాధానాలిచ్చిన పోసాని.. మరికొన్ని ప్రశ్నలకు తెలియదని, గుర్తు లేదని చెప్పినట్లు సమాచారం.

# సిఇసి, ఇసిల నియామక చట్టం పిటిషన్‌లపై ఏప్రిల్‌లో విచారణ

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి నూతన సిఇసి, ఇసిల నియమాక చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఏప్రిల్ 16న సుదీర్ఘ విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మౌఖిక సూచన మేరకు ఈ పిటిషన్‌ను ఏప్రిల్ మధ్య నాటికి జాబితా చేస్తున్నట్లు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. సిఇసి, ఇసిల నియామకంలో కేంద్రానికి కీలక పాత్ర కల్పించేలా రూపొందించిన చట్టాన్ని సవాలు చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ కేసు ప్రజాస్వామ్య మూలాల్లోకి వెళుతుందని పిటిషనర్లు వాదించారు. ఈ కేసు తొలుత మార్చి 19న బెంచ్‌కు జాబితా చేసినప్పటికీ.. రోజువారీ విచారణలో చివరన ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. మార్చి 19న విచారణకు వచ్చే అవకాశం లేనందున తదుపరి విచారణ తేదీని వెల్లడించాల్సిందిగా ప్రశాంత్ భూషణ్ కోర్టును కోరారు. ఫిబ్రవరిలో కూడా ఇదే విధంగా ఈ కేసు విచారణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో తాను రాజ్యాంగ ధర్మాసనం ముందు మరో కేసు విచారణకు హాజరవుతున్నానని ఆ సమయంలో కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

# ఒంగోలు ఎంపీ మాగుంటను పరామర్శించిన కొండ్రెడ్డి



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి బుధవారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఒంగోలు ఎంపీ మాగుంట ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్నేహపూర్వకంగా విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి కలసి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ని పరామర్శించినవారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏంబేటి ఏసునాయుడు, వైవిరెడ్డి, శ్రీధర్ బాబు ఉన్నారు.

# మార్చి 23న నిరుద్యోగ యువతకు జాబు మేళ



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గురజాల నియోజకవర్గం ప్రజానీకానికి సదుద్దేశంతో అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ది.23-3-2025 న ఆదివారం మెగా జాబు మేళ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 10 నుంచి 15 కంపెనీలు పాల్గొంటాయి. అర్హత 10వ తరగతి ఆ పైన చదువుకున్న యువతీ, యువకులు విద్యా అర్హత కలిగిన వారు అర్హులు. ఇందుకుగాను గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండల పరిధిలోని టి.ఎస్ రెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిరంతరం మీకోసం మీ.. అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ కంపెనీవారు యువతకు ఉద్యోగ అవకాశాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల డైరెక్టర్ ఎలమందరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుత, పూర్వ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో ఏర్పాటు చేయాలనీ కంపెనీ డైరెక్టర్ ఎలగాల కృష్ణంరాజు ఆశిస్తున్నారు. జాబు మేళ నిర్వహించు స్థలం : ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురు గల వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు పిడుగురాళ్ల ఫోన్ నెంబర్ 91-7075236238

# కళ్యం టౌన్షిప్ బాలాజీ టవర్స్ గ్యాస్ లీక్ రూ.15,000 నష్టం




నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల పిడుగురాళ్ల పట్టణంలోని కళ్యం టౌన్షిప్ లో ఉన్న బాలాజీ టవర్స్ లో ప్లాట్ నెంబర్ 201 లో గ్యాస్ లీక్ ఇంటిలో వారు బయటికి వెళ్ళేటప్పుడు గ్యాస్ ఆఫ్ చేయకుండా వెళ్ళటంతో లీకై మంటలు, అపార్ట్మెంట్లో ఉన్నవారికి గ్యాస్ వాసన రావడంతో గమనించిన పక్క వారు, వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందజేయగా, ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో వచ్చి మంటలు చల్లార్చడం జరిగిందని తెలిపారు. గ్యాస్ లీక్ వల్ల రూ.15,000 నష్టం జరిగిందని ఫైర్ సిబ్బంది తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఆర్డిఓ




యలమంచిలి :నివాస్ న్యూస్ ప్రతినిధి మానవాళి మనుగడకు ఎంతో ప్రయోజనం చేకూర్చే మొక్కలను ప్రతి ఒక్కరూ నాటాలని నరసాపురం ఆర్డిఓ దాసిరాజు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆర్డిఓ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రకృతి ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా వీటి ద్వారా ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఇంటికొక మొక్క నాటే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రంధి పవన్కుమార్, కార్యాలయ సిబ్బంది, విఆర్లు పాల్గొన్నారు.

# వై సుబ్బారెడ్డిని పరామర్శించిన నల్లపురెడ్డి -వీరిచలపతి



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మృతి చెందడంతో, ఒంగోలు, సోమవప్పాడు లోని ఆయన స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసినలి కోవూరు మాజీ మంత్రివర్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మరియు డీసీఎంస్ మాజీ ఛైర్మన్ నెల్లూరు జిల్లా వైసిపి అధికార ప్రతినిధివీరి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి నిర్ధారణకు పాజిటివ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు.



కొల్లిపరనివాస్ న్యూస్ ప్రతినిధి కొల్లిపర మండలం సిరిపురం లోని అంబడెంట్ హాస్పిటల్లో ఉచిత కుష్టి వ్యాధి నిర్ధారణ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ల్యాబ్ ద్వారా కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేసి తగిన సూచనలు చేయడం జరుగుతుందని నిర్వాహకులు పాముల రవి కుమారి, రీఛార్డ్, అనూష, డాక్టర్ శ్యామ్, తెలిపారు.

# ధర తగ్గించి ధాన్యం కొనుగోలు చేసే వారిపై చర్యలు



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 19 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో కచ్చితంగా రైతుకు కనీస మద్దతు ధర చెల్లించాల్సిందే నెమ్ము, తరుగుల పేరుతో వేధించినా ఊరుకోం రైతుకు అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదు అమరావతిలో నిర్వహించిన సమీక్షలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ నిర్ణయం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తామని చెప్పిన కలెక్టర్ ఆనంద్ రైతు కుటుంబసభ్యుల ఫొటో లేకుండానే కొనుగోలు ప్రక్రియ తక్కువ ధర చెల్లించినా, తరుగు, నెమ్ము పేరుతో ఎక్కువ ధాన్యం తీసుకున్నా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచన దళారులతో పాటు సంబంధిత రైసుమిల్లర్లపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన కలెక్టర్ రైతులకు ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తేవాలని సూచన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ పాల్గొన్నారు

# దొంగతనం కేసులో మరో ముద్దాయి అరెస్ట్



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట :మార్చి 19: ఆచంట మండలం వల్లూరులో ఈనెల 2న జరిగిన దొంగతనం కేసులో మరో ముద్దాయి ఎడ్ల వెంకటేశ్ ను బుధవారం అరెస్ట్ చేసినట్లు పెనుగొండ సీఐరాయుడువిజయకుమార్ తెలిపారు. వల్లూరులో వడ్లమన్నాటి వెంకటలక్ష్మి ఇంట్లో చొరబడి కత్తితో బెదిరించి సుమారు రూ.9 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్లిపోయారు. ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేయగా. రాజమండ్రిలో వెంకటేశ్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# 31 తో టెండర్ కాలం పూర్తి అధికారుల చర్యలు శూన్యం





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి టెండర్ల కాలం పూర్తయ్య సమయం ఆసన్నమైనప్పటికీ అనుమతులు లేని చోట పడవ ప్రయాణం కొనసాగుతూనే ఉందని స్థానిక ప్రజలు తెలిపారు. మండల పరిధిలోని ధరణికోట పరిసర ప్రాంతాల్లో పడవ తిప్పుకునేందుకు జడ్పీలో 76 వేలకు టెండర్ పాడి, నేడు అందుకు విరుద్ధంగా పాత దారున్ని పక్కనపెట్టి అమరావతి నుంచి చెవిటికలు వైపుకు అనుమతులు లేకుండా పడవ ప్రయాణం సాగిస్తున్నారని ప్రజలన్నారు. ఎంపీడీవో తాసిల్దారు సిఐలు పరిశీలించినప్పటికీ చర్యలు శూన్యమని మార్చి 31 తో టెండర్ కూడా పూర్తవుతుందని వారన్నారు. అనుమతులు లేకుండా లైసెన్స్ లేకుండా సరైన ప్రదేశంలో కాకుండా పడవ తిప్పే వారిపై చర్యలు తీసుకోలేని అధికారులపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యుల నియామకం చేపట్టాలి

## -నేను సైతం టీం వ్యవస్థాపకులు విష్ణుమూర్తి



కొత్తపేట నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి19:అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఉన్న కొత్తపేట గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత చాలా సంవత్సరాలనుండి కొంతమంది వైద్యులు లేని విషయం అందరికీ తెలిసిందే.వారిలో ముఖ్యంగా చిన్న పిల్లల వైద్యుల యొక్క అవసరం చాలా ఎక్కువగా ఉంది. పుట్టిన పిల్లలు అనారోగ్యాల భారిన పడకుండా ఏ ఒక్క నవజాతి శిశువుకు కూడా ఎలాంటి ప్రాణ హాని జరగకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని నేను సైతం అంటూ ఎన్నో సంవత్సరాలనుండి పోరాటం చేస్తూనే ఉన్నాం.వచ్చిన ప్రతీ ప్రజా ప్రతినిధి కూడా తమ పదవులు కోసం తప్ప ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం రాలేదు అన్నది కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది.ఇక కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా కొత్తపేట ఆసుపత్రిపై కనికరం చూపించని కారణంగా నేను సైతం అంటూ ముందుగా చిన్న పిల్లల వైద్యున్ని వేయవలిసి భాద్యత చాలా ఉంది అని ఫిర్యాదు చేయడం జరిగింది.దానికి స్పందించిన కొత్తపేట ఆసుపత్రి మేనేజ్మెంట్ వారు పై వైద్య అధికారులకు వారి తరుపున కూడా చిన్న పిల్లల వైద్యులను నియమించమని వినతిపత్రం పంపించారు.మిగతా వైద్యులను నియమించే వరకూ పోరాటం ఆపేది లేదని టిం సభ్యులు విష్ణమూర్తి స్పష్టం చేశారు. సోమవారం మరో 15 పిర్యాదు లు చిన్న పిల్లల వైద్యులు కావాలని నేరుగా జిల్లా కలెక్టర్కి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అలాగే కొత్తపేట నియోజకవర్గం లో ప్రతీ ఒక్కరూ నేను సైతం అంటూ ముందుకు రావాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే నిలిపివేయాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట :మార్చి 19: ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బిల్లు తీసుకురావాడన్ని వ్యతిరేకిస్తూఆచంట పెదపేట లో అంబెడ్కర్ విగ్రహం వద్ద మాల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంనిర్వహించారు,మాల సంఘాల నాయకులు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాలమహానాడు సీనియర్ నేతలు బీరా మధు, సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వర రావు.. మాట్లాడుతూచంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ మాల మాదిగ ల మధ్య వర్గీకరణ చిచ్చుపెట్టిపబ్బంగడుపుతున్నారని ఆరోపించారు, కేవలం రాజకీయ లబ్ది కోసమె చంద్రబాబు ఎస్సి వర్గీకరణ అంశాన్ని లేవనెత్తారని అన్నారు, రాష్ట్రం లోమాలలపై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపుచర్యలకుపాల్పడుదుందని అన్నారు,ఎస్సి వర్గీకరణ విషయం లోకూటమి ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, భవిష్యత్తు లో ఆచంట మండల స్థాయిలో మాల సంఘాల జెఏసి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు, ఈ నిరసన కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు ఉల్లం రామానుజం, దబ్బా ప్రకాష్, అంద్రు లక్ష్మణ్ నక్కా ప్రియా, మట్టా చంటి, కారేం చినబాబు,పారుపల్లి సురేష్,బొంతు శ్రీను,పుచ్చకాయల నాగార్జున, మెండే శ్రీను, తరపట్ల శ్రీను, జల్లి అంద్రియ్య, నెలపాటి రమణ, కోట గిరిధర్, డోల్లా ప్రసాద్, బద్దె ఇశ్రాయేలు రాజు తదితరులు పాల్గున్నారు,

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్

-బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన జైపాల్

-కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పక నిలబెట్టుకుంటుంది

-అసెంబ్లీలో చట్టబద్ధత చేసి కేంద్రానికి పంపిస్తున్న కాంగ్రెస్



శేరిలింగంపల్లి (మార్చ్ 19)నివాస్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి/బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఏదైతే ఇచ్చిందో అదే విధంగా నిండు అసెంబ్లీలో చట్టం చేసి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని మరోసారి నిరూపితం అయింది అని తెలియజేశారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అనేకమంది బీసీ నాయకులు సర్పంచులు ఎంపిటీసీలు జడ్పిటిసిలు కార్పొరేటర్లు కౌన్సిలర్లు కానుండడం నిజంగా శుభసూచకం. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కన్వీనర్ సూర్య రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



కడప.నివాస్ న్యూస్ ప్రతినిధి యోగి వేమన యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా పలు కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ కె.కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మతో కలిసి మాట్లాడుతూ వైవీయూ గుర్తింపునిచ్చిన అధ్య యన కేంద్రాల్లో ఎంఎ ఎకనామిక్స్, ఇంగ్లీష్, హిస్టరీ, జర్నలిజం, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, తెలుగు, ఎంకామ్ కోర్సులు అందుబాటు లో ఉన్నాయ న్నారు. బ్యాచిలర్ డిగ్రీలో ఎకనామిక్స్ చదివిన వారికి మాత్రమే ఎంఎ ఎకనామిక్స్లో ప్రవేశాలు ఉ ంటాయని తెలిపారు. బీకాం, బిబిఎ, బిబిఎం డిగ్రీ చేసిన వారు మాత్రమే ఎంకామ్లో ప్రవేశాలకు అర్హులన్నారు. మిగి లిన అన్ని కోర్సులకు ఏదేని డిగ్రీ పాసైతే చాలన్నారు. ఈ ఏడాది నూత నంగా బ్యాచిలర్ ఆఫ్ ఫైనార్ట్స్ మ్యూజిక్ నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ప్రారంభిం చామన్నారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్, సమాన అర్హత గల వారు ప్రవేశానికి అర్హులన్నారు. సర్టిఫికెట్ అండ్ డిప్లమా కోర్సులలో సైకాలజీ- కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్, లాజిస్టిక్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్, ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్, బిగ్ డేటా అనాలసిస్ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు.

# రైతులను గాలికొదిలేసిన చంద్రబాబు

కడప :నివాస్ న్యూస్ ప్రతినిధి చంద్రబాబు, కరువు ఇద్దరూ కవల పిల్లలు, పంటలు కరువు వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి, రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమాత్రం ఆదుకోకుండా గాలికి వదిలేసాడని వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర లేదు, విత్తనాల సరఫరా కూడా లేదన్నారు. బడ్జెట్ లో రైతులకు కేటాయింపులే ఆరకోరా, అందులో ఖర్చు చేసేది ఎంతో కూడా తెలియదన్నారు. నేను విజనరీ అని చెప్పుకోవడం తప్ప చంద్రబాబుకు విజన్ అంటూ లేదన్నారు. బుధవారం వైసీపీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు.హెు అనకాపల్లిలో చెరుకు రైతు పంటను కాల్చేసుకున్నాడు అన్నారు.మన రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారు అని తెలిపారు. అన్నదాత సుఖీభవ అన్నాడు తప్పఒక ఏడాది గడిచినా రైతుకు 20వేలు ఇవ్వలేదు అన్నారు.పంట ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా రైతులను ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు.ఇలాంటి అబద్దాలతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదు అన్నారు.శనగ పంట దిగుబడి సగమే వచ్చింది..దానికీ మద్దతు ధర లేదు అని తెలిపారు.గతంలో చంద్రబాబు పెట్టిన బీమా బకాయిలను జగన్ చెల్లించారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.హెు ఆనాడు జగన్ బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లించింది అన్నారు.హార్టికల్చర్ పంటలకు కూడా మేము మద్దతు ధర ప్రకటించాం అని తెలిపారు.ఇలా రైతులను గాలికి వదిలేసిన చెత్త ప్రభుత్వం ఉందంటే అది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అన్నారు.



ఇప్పుడు మామిడి పూత రాలిపోతోంది..వాళ్ళను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అన్నీ వర్గాలు ఈ 11 నెలల పరిపాలనను నిశితంగా పరిశీలిస్తున్నారు,తప్పనిసరిగా రైతులు, ప్రజలు వీళ్ళకు బుద్ధి చెప్తార, చొక్కా పట్టుకుని నిలదీస్తారని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు పులి సునీల్ కుమార్,హెు జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య , నాగేంద్రా రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, బీహెచ్హెు ఇలియాస్,హెు గుంటి నాగేంద్ర, మునిశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# నవుడూరు సెంటర్లో ఆక్రమణల తొలగింపు

వీరవాసరం:నివాస్ న్యూస్ ప్రతినిధినవుడూరు సెంటర్లో ఆర్అండ్బి రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను ఎట్టకేలకు తొలగించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కొంతమంది ఆర్అండ్బి రోడ్డు మార్గాన్ని ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఆక్రమణల వల్ల కొంతకాలంగా ఇక్కడ ట్రాఫిక్ ఏర్పడి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇబ్బందులు తొలగించాలంటూ అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో భాగంగా అటు ఆక్రమణదారులు, ఆర్అండ్బి శాఖాధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆక్రమణదారులకు అనుకూలంగా హైకోర్టు కొంతకాలం స్టే విధించినప్పటికీ ఆర్అండ్బి అధికారులు వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ఆక్రమణలను తొలగించాలంటూ ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో సంవత్సర కాలంగా ఆక్రమణల తొలగింపు కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. చివరికి ఆక్రమణల తొలగింపునకు తీసుకోవాల్సిన అన్ని ముందస్తు చర్యలూ నవుడూరు పంచాయతీ అధికారులు ఆర్అండ్బి అధికారులు తీసుకోవడంతో ఆక్రమ తొలగింపునకు ఎటువంటి అడ్డంకులు లేకుండా తొలగించే ప్రక్రియ చేపట్టారు. వీరవాసరం ఎస్ఐ ఎం.రాజ్‌కుమార్ బందోబస్తు మధ్య ఆర్అండ్బి అధికారి మూర్తి,



పంచాయతీ కార్యదర్శి మాణిక్యం, ఇతర పంచాయతీరాజ్ శాఖ అధికారుల సమక్షంలో ఆక్రమణల తొలగింపు జరుగుతోంది

# వ్యవసాయానికి తోడ్పాటు అందించండి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





నివాస్ న్యూస్ ప్రతినిధి బాపట్ల జిల్లా బ్యూరో ఇన్ ఛార్జ్,మార్చి 19 వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జోవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో'ను సద్వినియోగం చేసుకోవాలి

నరసాపురం :నివాస్ న్యూస్ ప్రతినిధినరసాపురంలో నిర్వహించే 'హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. న్యూఢిల్లీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి ఆధ్వర్యంలో నరసాపురంలో నిర్వహించనున్న 'హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో'ను ప్రజలు తిలకించాలని కలెక్టర్ తెలిపారు. మనం వివిధ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు, వస్త్ర ప్రదర్శనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మార్చి 21 నుంచి 25వ తేదీ వరకూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ నరసాపురం రుస్తుంబాద కొత్త కాలవ రోడ్డులోని ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్ వద్ద 'హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పో'ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్ పోలో దేశంలో ప్రసిద్ధిగాంచిన హ్యాండీ క్రాఫ్ట్స్, ఫ్యాషన్ జ్యుయిలరీ, గృహోపకరణాలు, హెూమ్ ఫర్నిషింగ్, లేసు ఉత్పత్తులు, కలంకారీ శారీస్, ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగ్స్, రెడీమేడ్ వస్త్రాలు, తదితర వస్తువుల ప్రదర్శన, అమ్మకం ఉంటుందన్నారు.

# అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి

ఉండి : నివాస్ న్యూస్ ప్రతినిధి ఉండి మండలం వాండ్రం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త తేలి మాలతి (39) అనారోగ్యంతో మృతి చెందారు. దీనికి సంబంధించి సహచర ఆశా కార్యకర్తలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాలతి కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో ఇటీవల తన పుట్టిల్లు భీమవరం మండలం వెంపలో ఉంటున్నారని, మంగళవారం మృతి చెందడంతో వాండ్రం తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారని తెలిపారు. 2006 నుంచి ఆశా కార్యకర్తగా పని చేస్తున్న ఆమె గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటూ మన్ననలు పొందిందని, ఆమె మృతి పట్ల సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.


# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?

బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైనసన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హెూస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హెూస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం



లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్పార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'

'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన



అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

నివాస్ న్యూస్ సినిమా



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్